క్లుప్తంగా

రైతులకు అందుబాటులో లింగాకర్షక బుట్టలు

ఉలవపాడు: మామిడి రైతులకు అందుబాటులో లింగాకర్షక బుట్టలు ఉన్నాయని ఉద్యాన శాఖాధికారి జ్యోతి తెలిపారు. మామిడి కాయల నాణ్యతను దెబ్బతీసిపురుగులు ఉండేలా చేసే పండుఈగ నివారణకు లింగాకర్షక బుట్టలు అవసరమన్నారు. ఈ బుట్టలు నూజివీడు పరిశోధన కేంద్రంలో రైతుల కోసం తయారు చేసినట్లు తెలిపారు. ఈ బుట్టలు కావాల్సిన వారు నూజివీడు కేంద్రంలోని అప్పారావు 9494494036, చిత్తూరు కేంద్రంలోని 9440493232 నంబర్లను సంప్రదించాలని కోరారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

ఉలవపాడు: మన్నేరు నుంచి ఇసుక అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్‌ను బుధవారం పోలీసులు పట్టుకున్నారు. బద్దిపూడి గ్రామం సమీపంలో ఉన్నమన్నేరులో ఇసుకను లోడ్ చేసి తరలిస్తున్నారని సమాచారం మేరకు ఎస్సై బాజిరెడ్డి సిబ్బందితో వెళ్లి దాడి చేసి ట్రాక్టర్‌ను పట్టుకుని స్టేషన్‌కు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. కోర్టులో హాజరుపరచనున్నట్లు పేర్కొన్నారు.

కాంతమ్మకు నివాళి

పామూరు: వైఎస్సార్ సీపీ మండల మాజీ అధ్యక్షుడు అంబటి కొండారెడ్డి మాతృమూర్తి అంబటి కాంతమ్మ (92) మంగళవారం అనారోగ్యంతో మృతి చెందారు. వైఎస్సార్ సీపీ కనిగిరి అభ్యర్థి డాక్టర్ దద్దాల నారాయణయాదవ్, పలువురు నాయకులు మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుమారుడు అంబటి కొండారెడ్డితోపాటు కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. జెడ్పీటీసీల సంఘం జిల్లా అధ్యక్షుడు, వెలిగండ్ల జెడ్పీటీసీ గుంటక తిరుపతిరెడ్డి, వైఎస్సార్ సీపీ జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లూరి రామిరెడ్డి, పార్టీ యూత్ మండల అధ్యక్షుడు యాదాల సాయికిరణ్, ఏఎంసీ వైస్ చైర్మన్ షేక్.చాంద్ బాషా, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, బూత్‌కమిటీ మండల అధ్యక్షుడు గట్లా విజయభాస్కర్‌రెడ్డి, కందుల శ్రీనివాసరెడ్డి, ఎంపీటీసీ షేక్.అబ్దుల్ పాల్గొన్నారు.

పేదలకు దుస్తుల పంపిణీ

పామూరు: పామూరుకు చెందిన హ్యూమన్ వెల్ఫేర్ కౌన్సిల్ స్వచ్ఛంద సేవా సంస్థ వార్షికోత్సవం సందర్భంగా అధ్యక్షుడు డాక్టర్ మౌలానా షరీఫ్ బుధవారం పామూరులోని 120 పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్థ ద్వారా కరోనాసమయంలో పేదలకు అండగా నిలిచినట్లు తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

పామూరు: పామూరు విద్యుత్‌శాఖ డివిజన్ పరిధిలోని పామూరు, సీఎస్‌పురం, వెలిగండ్ల మండలాల్లో విద్యుత్ సబ్‌స్టేషన్‌ల మెయింటెనెన్స్ దృష్ట్యా సరఫరా నిలిపివేయనున్నట్లు ఏడీఈ తోట శ్రీకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు సరఫరా ఉండదని, వినియోగదారులు గమనించాలని కోరారు.

రు.25 వేల ఆర్థికసాయం

పామూరు: మండలంలోని చట్టుమడుగు ఎస్సీ కాలనీకి చెందిన 4వ వార్డు సభ్యుడు కాలేబు బ్రెయిన్‌స్ట్రోక్‌కు గురై ఒంగోలు వెంకటరమణ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడు. ఈసందర్భంగా బుధవారం కాలేబు వైద్యఖర్చుల నిమిత్తం వైఎస్సార్ సీపీ జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లూరి రామిరెడ్డి రూ.25 వేల నగదును బాధితుని బంధువులు గంధ ఇస్తాయేలుకు అందజేశారు. గట్లా విజయభాస్కర్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, మిరియం రామారావు, కేతు రమేష్‌రెడ్డి, కె.రామసుబ్బారెడ్డి, రంగారెడ్డి, బద్దిపూడి దానం, చింతం బాలిరెడ్డి, అబ్రహం పాల్గొన్నారు.

ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు


కిష్టంపలిలో అవగాహన కల్పిస్తున్న ఎస్సై

హనుమంతునిపాడు: ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై కె.శివనాగరాజు అన్నారు. మండలంలోని కిష్టంపల్లి, హాజీపురం గ్రామాల్లో బుధవారం పర్యటించారు. గ్రామస్తులకు ఎన్నికల నియమ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఎన్నికల సమయంలో గ్రామాల్లో శాంతియుత వాతావరణం ఉండాలన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

ఉలవపాడు: అండర్‌పాస్ వద్ద రెండు వైపుల నుంచి వస్తున్న రెండు ద్విచక్రవాహనాలు ఎదురెదురుగా ఢీ కొనడంతో ఇద్దరికి గాయాలయ్యాయి. ఈ సంఘటన జాతీయరహదారిపై ఉలవపాడు బైపాస్‌లోని కొల్లూరుపాడు అండర్‌పాస్ వద్ద బుధవారం జరిగింది. అండర్‌పాస్ కింద ఉలవపాడు నుంచి బ్రిడ్జి కింద ఒకరు, సింగరాయకొండ వైపునకు ఒకరు రెండు ద్విచక్రవాహనాలు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఇద్దరికి గాయాలు కాగా ఒకరు రాజుపాలెం గ్రామానికి చెందిన వై మనోహర్ కాగా మరొకరి వివరాలు తెలియరాలేదు. గాయపడిన వారిని ఒంగోలు రిమ్స్ వైద్యశాలకు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

జగనన్నతోనే సంక్షేమ పాలన

హనుమంతునిపాడు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రంలో సంక్షేమ, అభివృద్ధి పాలన సాధ్యమవుతుందని వైఎస్సార్ సీపీ కనిగిరి అభ్యర్థి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. మండలంలోని లింగంగుంట్ల, వేములపాడు గ్రామాల్లో బుధవారం ఎన్నికల ప్రచారంనిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకురాలు బలుసు ముత్యాలమ్మ, చింతం పిచ్చయ్యలకు కండవాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వారితో పాటు మరికొంత మంది వైఎస్సార్ సీపీలో చేరారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ టీడీపీ 14 ఏళ్ల పాలన మొత్తం దోచుకో దాచుకో అన్న చందంగా సాగిందన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమమే ధ్యేయంగా ఎన్నో పథకాలు అమలు చేశారని కొనియాడారు. మహిళల ఆర్థికాభివృద్ధికి ఎన్నో పథకాలను అమలు చేశారని కొనియాడారు. సంక్షేమ పథకాల లబ్ధిని నేరుగా లబ్ధిదారుల ఖాతాకే జమ చేశారని కొనియాడారు. ప్రతి ఇంట్లో జగనన్న సంక్షేమ ఫలాలు ఉన్నాయని తెలిపారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా దద్దాల నారాయణ యాదవ్‌ను, ఎంపీ అభ్యర్థిగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. అనంతరం లింగంగుంట్ల గ్రామంలోని అంకాలమ్మ తల్లి ఆలయంలో పూజలు చేశారు. పార్టీ మండల కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులరెడ్డి, మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, రైతు సంఘ అధ్యక్షుడు శ్యామల సాంబిరెడ్డి, సచివాలయాల కన్వీనర్ మద్ది తిరుపతయ్య, మండల యూత్ అధ్యక్షుడు భవనం క్రిష్టారెడ్డి, మండల సర్పంచ్ సంఘ అధ్యక్షుడు సానికొమ్ము మధుసూదన్‌రెడ్డి, వైఎస్ ఎంపీపీ కొదమల బెంజి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు వేశపోగు గురుప్రసాదు, సర్పంచ్ రత్నాలు, గాయంవారిపల్లి సర్పంచ్ గాయం రామక్రిష్టారెడ్డి, మాజీ సర్పంచ్ కొండపురెడ్డి నారాయణరెడ్డి, ఎంపీటీసీ సూరిశెట్టి నారాయణ స్వామి, ఉపసర్పంచ్ ఏరువ వెంకటరెడ్డి, ఆర్యవైశ్య సంఘ నాయకులు చెక్కారాము, ప్రతాపు, మాజీ సర్పంచ్ సంఘ అధ్యక్షుడు జి.ఆదినారయణరెడ్డి, రమణారెడ్డి, కొండారెడ్డి, పి.శ్రీనివాసులరెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచ్ పాల్గొన్నారు.


పీసీపల్లిలో దద్దాలను పరిచయం చేస్తున్న నాయకులు

పీసీపల్లి: సంక్షేమం కొనసాగాలంటే మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావాలని వైఎస్సార్ సీపీ కనిగిరి అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్ కోరారు. మండల పరిధిలోని వెంగళాయపల్లి పంచాయతీలో బుధవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి సీఎం జగన్ అందించిన సంక్షేమ పాలననను ప్రజలకు వివరించి కరపత్రాలు అందజేశారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో దోచుకోవడం దాచుకోవడం తప్ప ఏం లేదన్నారు. వలంటీర్, సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రభుత్వ సేవలు ఇంటి ముందుకే వచ్చి చేరుతున్నాయన్నారు. అనంతరం జేసీఎస్ కన్వీనర్ శీలం సుదర్శనం ఆధ్వర్యంలో పరిచయ కార్యక్రమం నిర్వహించారు. పార్టీ మండల కన్వీనర్ బొర్రారెడ్డి, ఓకేరెడ్డి, సొసైటీ అధ్యక్షుడు పోలు జయరామిరెడ్డి, యోహాను, కొండారెడ్డి, లక్ష్మయ్య, ఎంపీటీసీ కొండారెడ్డి, మాజీ సర్పంచ్ మేకల మాల్యాద్రి యాదవ్ పాల్గొన్నారు.

కనిగిరి రూరల్: రాష్ట్రంలో అన్ని వర్గాలు అభివృద్ధి చెందాలంటే వైఎస్ జగన్ మోహన్‌రెడ్డితోనే సాధ్యమని మున్సిపల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్ అన్నారు. పట్టణంలోని 16వ వార్డులో కౌన్సిలర్ పులి శ్రీను విజయలక్ష్మీ ఆధ్వర్యంలో ఇంటింటికి వైఎస్సార్ సీపీ ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో అర్హతే ప్రమాణికంగా ప్రతి ఇంటిలో జల్లెడ పట్టి మరీ సంక్షేమ పథకాలను అందచేసినట్లు వివరించారు. ఏఎంసీ మాజీ చైర్మన్ వైఎం సరితా ప్రసాద్‌రెడ్డి, వైస్ చైర్మన్లు పులి శాంతి గోవర్ధన్‌రెడ్డి, ఆర్ మాణిక్యరావులు మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలన సాగిందన్నారు. జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, పార్టీ రాష్ట్ర కార్యదర్శులు డాక్టర్ పెరుగు మురళీ కృష్ణా, తమ్మినేని సుజాతరెడ్డి, బసిరెడ్డి పిచ్చిరెడ్డి, పండ్ల ఖాదర్, ఎస్కే ఖాజా, దాసరి మురళీ, ఆవుల కృష్ణారెడ్డి, బొర్రారెడ్డి, కౌన్సిలర్లు దేవరాజ్, పెన్నా ఏడుకొండలు, చింతం శ్రీను, అబ్రహం లింకన్, దేవకి సత్యావతి, పి. అరుణోదర్, నక్కా రామకృష్ణా, కనమర్లపుడి లక్ష్మీ మోహన్, సయ్యద్ రసూల్ తదితరులు పాల్గొన్నారు.


చింతం పిచ్చయ్యను పార్టీలోకి ఆహ్వానిస్తున్న దద్దాల నారాయణ్


వేములపాడులో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న దద్దాలనారాయణ యాదవ్

ఓటు హక్కు ప్రాధాన్యాన్ని గుర్తించాలి

- సబ్ కలెక్టర్ విద్యాధరి

కందుకూరు: ప్రజాస్వామ్యంలో ఓటు హక్కుకు ఉన్న ప్రాధాన్యాన్ని గుర్తించి వచ్చే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని సబ్‌కలెక్టర్ విద్యాధరి అన్నారు. ఓటర్ అవగాహన కార్యక్రమంలో భాగంగా బుధవారం ఓటింగ్ ట్రీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎన్‌జీఓ హోం పోలింగ్ కేంద్రంలో మొక్కలు నాటారు. త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు, యువత అధికంగా ముందుకు వచ్చి ఓటు హక్కును వినియోగించుకునేలా చూసేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఓటర్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. ఎటువంటి ప్రలోభాలకు గురికాకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఎన్నికల్లో అక్రమాలను నిరోధించేందుకు అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకుంటామన్నారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు కోడ్ నిబంధనలను పక్కాగా అమలు చేస్తామని చెప్పారు. మున్సిపల్ కమిషనర్ కేవీ కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

హనుమంతునిపాడు: మండలంలోని హాజీపురంలో డ్వాక్రా మహిళలకు ఓటుహక్కుపై అవగాహన కల్పించారు. ఏపీఎం నారాయణ, ఉపాధి ఏపీఎం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ప్రతి పౌరుడు ఓటు హక్కును స్వేచ్ఛగా, నిర్భయంగా వినియోగించుకోవాలన్నారు. ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు వినియోగించుకోవాలని కోరారు.


మొక్కలు నాటుతున్న సబ్‌కలెక్టర్, ఇతర అధికారులు


హాజీపురంలో ఓటు అవగాహనపై ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు

అనివేటి మండప నిర్మాణానికి విరాళం


విరాళం అందజేస్తున్న భక్తులు

కందుకూరు: గ్రామదేవత అంకమ్మతల్లి ఆలయ రెండవ దశ నిర్మాణంలో భాగంగా జరుగుతున్న అనివేటి మండప నిర్మాణానికి విరాళాలు అందుతూనే ఉన్నాయి. దీనిలో భాగంగా బుధవారం గుడ్లూరు మండలం సాలిపేట గ్రామానికి చెందిన కవర్తపు నవీన్, కావ్య దంపతులు రూ.25వేల విరాళాన్ని ఆలయ నిర్మాణ కమిటీ సభ్యుడు కొడాలి కోటేశ్వరరావుకు అందజేశారు. మొదటి దశ ఆలయ నిర్మాణం ఇప్పటికే అద్భుతంగా జరిగిందని, భక్తుల మనోభావాలకు అనుగుణంగా ఆలయ రెండవ నిర్మాణం కూడా జరుగుతుందని వివరించారు.

సేవాదళ్ కార్యదర్శిగా గుంటక రమణారెడ్డి


రమణారెడ్డి

హనుమంతునిపాడు: మండల పరిధి వేములపాడు గ్రామానికి చెందిన గుంటక రమణారెడ్డిని వైఎస్సార్ సీపీ సేవాదళ్ జిల్లా కార్యదర్శిగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు పదవి ఇచ్చినందుకు మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి, పార్లమెంట్ ఇన్‌చార్జి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి, కనిగిరి ఇన్‌చార్జి దద్దాల నారాయయ యాదవ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

వైఎస్సార్ సీపీలో చేరిక

గుడ్లూరు: మండలంలోని స్వర్ణాజీపురం, చెమిడిదిపాడు గ్రామాలకు చెందిన పలువురు టీడీపీ నాయకులు బుధవారం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థి బుర్రా మధుసూధన్ యాదవ్ ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీలో చేరారు. స్వర్ణాజీపురం గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ చీర్ల మాలకొండయ్య, అతని ఇద్దరు కుమారులతో కలిసి స్వగ్రామంలో మధుసూధన్ యాదవ్ సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. వారికి మధుసూధన్ యాదవ్ కండువాదు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ చీర్ల మాలకొండయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి చేసిన అభివృద్ధికి సామాజిక న్యాయం పాటిస్తూ, బీసీ వర్గాలను ప్రోత్సహిస్తున్న తీరుకు ఆకర్షితులమై పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. అలాగే చెమిడిదిపాడు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ సర్పంచ్ ఉప్పలపాటి జాలంరాజు తన అనుచరులు చిత్తారి పుల్లయ్య, మాల్యాద్రి మరికొంత మందితో వైఎస్సార్ సీపీలో చేరడంతో వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం పోట్లూరు ఎస్టీ కాలనీలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వైఎస్సార్ సీపీ కార్యకర్త మునలయ్య మృతదేహానికి బుర్రా మధుసూధన్ యాదవ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. మునలయ్య కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఆయన వెంట వైఎస్సార్ సీపీ నాయకులు ఉన్నారు.


స్వర్ణాజీపురంలో పార్టీలో చేరుతున్న చీర్ల మాల కొండయ్య, ఆయన కుమారులు

ఆర్యవైశ్య నాయకుడు తుమ్మపూడికి మంత్రి నివాళి


సురేంద్ర మృతదేహానికి నివాళులర్పిస్తున్న మంత్రి సురేష్

సింగరాయకొండ(మర్రిపూడి): సింగరాయకొండ మండల కేంద్రంలో నివసిస్తున్న ఆర్యవైశ్య నాయకుడు తుమ్మపూడి పున్నయ్య కుమారుడు సురేంద్ర బుధవారం తెల్లవారుజామున గుండెపోటుతో మరణించారు. ఈ విషయం తెలిసిన రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి, వైఎస్సార్ సీపీ కొండపి అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్ పున్నయ్య నివాసానికి వెళ్లి పరామర్శించారు. సురేంద్ర భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆర్యవైశ్య నాయకులు గాదంశెట్టి గుప్తా, సోమిశెట్టి సురేష్, కొత్తూరి శ్రీరంగనాయకులు, పార్టీ మండల అధ్యక్షుడు సామంతుల రవికుమార్ రెడ్డి, వార్డు మెంబర్ పాదర్తి కోటేశ్వరరావు, గాదంశెట్టి విజయ్ పాల్గొన్నారు.

అంకితభావంతో పనిచేయండి

సీఎస్‌పురం(పామూరు): విద్యుత్ కార్మికులు సంస్థ అభివృద్ధికి క్రమశిక్షణతో, అంకితభావంతో పనిచేయాలని విజయవాడ డిస్కం అధ్యక్షుడు రాచగర్ల సంజీవరావు, కార్యదర్శి నందిగామ శర్మ అన్నారు. మండలంలోని భైరవకోనలో ఆంధ్రప్రదేశ్ విద్యుత్ ఉద్యోగుల సంఘం (1104) కనిగిరి డివిజన్ నూతన కమిటీ ఎన్నిక నిర్వహించారు. కనిగిరి డివిజన్ అధ్యక్షునిగా షేక్.నాయబ్‌రసూల్, కార్యదర్శిగా సీహెచ్ హరికృష్ణలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యనిర్వాహక అధ్యక్షునిగా అనిల్‌కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా కృష్ణ, ట్రెజరర్‌గా రమేష్‌లను ఎన్నుకున్నారు. విజయవాడ డిస్కం అధ్యక్షుడు రాచగర్ల సంజీవరావు, కార్యదర్శి నందిగామ శర్మలు మాట్లాడుతూ కార్మికుల సంక్షేమానికి అండగా నిలవాలని సూచించారు. అనంతరం భైరవేశ్వర, త్రిముఖ దుర్గా ఆలయాలను సందర్శించుకున్నారు.

క్షయ వ్యాధి నివారణపై అవగాహన

కందుకూరు రూరల్: మండలంలోని మోపాడు ప్రాథమిక పాఠశాల, మదనగోపాలపురం ఎస్టీ కాలనీలో బుధవారం క్షయవ్యాధిపై అవగాహన కల్పించారు. మాచవరం పీహెచ్‌సీ వైద్యాధికారి ఎస్.డీ.జువేరియాభాను మాట్లాడుతూ రెండు వారాలకు మించిన దగ్గు, జ్వరం, ఆకలి లేకపోవడం, గడచిన మూడు నెలల కాలంలో బరువు తగ్గడం, దగ్గినప్పుడు కళ్లెలో రక్తపు చారలు పడడం వంటివి లక్షణాలు కనిపించిన వారు కళ్లె పరీక్ష చేయించుకోవాలన్నారు.

జనన నమోదు తప్పనిసరి

జరుగుమల్లి: కేంద్ర ప్రభుత్వ తాజా నిబంధనల ప్రకారం 2023 అక్టోబరు ఒకటో తేదీ తర్వాత జన్మించిన వారికి జనన ధ్రువీకరణ పత్రం తప్పనిసరి అని జరుగుమల్లి, కామేపల్లి పీహెచ్‌సీల వైద్యులు కావశ్రీ, జి.రేష్మి స్పష్టం చేశారు. జనన, మరణాల నమోదుకు కేంద్ర ప్రభుత్వం కొత్త చట్టాన్ని తీసుకొచ్చిందని, దీని ప్రకారం జన్మించిన వ్యక్తి పుట్టిన తేదీ, ప్రదేశం నిరూపించేది జనన నమోదు పత్రం మాత్రమేనని పేర్కొన్నారు. ఈ విషయమై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని బుధవారం ఓ సంయుక్త ప్రకటనలో తెలిపారు.

ఎన్నికల నిబంధనలు పాటించాలి


మాట్లాడుతున్న ఆర్డీఓ పాలపర్తి జాన్ ఇర్వీన్

కనిగిరి రూరల్: రాజకీయ పార్టీలు ఎన్నికల నియమ నిబంధనావళిని కచ్చితంగా పాటించాలని ఆర్డీఓ పాలపర్తి జాన్ ఇర్వీన్ అన్నారు. స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో బుధవారం అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో రాజకీయ పార్టీల అభ్యర్థులు ఎన్నికల నిబంధనలపై అవగాహన కల్గి ఉండాలన్నారు. ఎన్నికల ఖర్చును ఎన్నికల నిబంధనలకు లోబడి చేయాల్సి ఉంటుందన్నారు. రాజకీయ పార్టీలు నిర్వహించే ప్రతి కార్యక్రమంపై నిఘా టీంల పర్యవేక్షణ ఉంటుందన్నారు. సువిదా యాప్ ద్వార ఎన్నికల ప్రక్రియలకు సంబంధించిన పర్మిషన్‌లను రాజకీయ పార్టీల అభ్యర్థులు నమోదు చేసుకుని అనుమతులు పొందవచ్చని వెల్లడించారు. మాజీ ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్, నరాల శ్రీనివాసుల రెడ్డి, మాజీ ఎంపీపీ నంబుల వెంకటేశ్వర్లు, ఆరు మండలాల తహసీల్దార్‌లు, రెవిన్యూ అధికారులు, వివిధ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

జూదరులు అరెస్టు

టంగుటూరు: మండలంలోని కొణిజేడు గ్రామ పొలాల్లో కోడి పందేల శిబిరంపై ఎస్సై నాగేశ్వరరావు తన సిబ్బందితో బుధవారం దాడి చేశారు. ఈ దాడిలో ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని, ఒక కోడి పుంజు, రూ.2,500 నగదును స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు.


డాక్టర్ బత్తులను పరామర్శిస్తున్న చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి

డాక్టర్ బత్తులకు మంత్రి సురేష్, చెవిరెడ్డి పరామర్శ

సింగరాయకొండ(మర్రిపూడి): వైఎస్సార్ సీపీ రాష్ట్ర వైద్య విభాగం అధ్యక్షుడు డాక్టర్ బత్తుల అశోక్‌కుమార్‌రెడ్డిని బుధవారం వైఎస్సార్‌సీపీ ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరెడ్డి, రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి, కొండపి నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్ పరామర్శించారు. ఇటీవల డాక్టర్ బత్తుల అనారోగ్యానికి గురికావడంతో సర్జరీ అనంతరం ఇంట్లోనే విశ్రాంతి తీసుకుంటున్నారు. బత్తుల యోగక్షేమాలు తెలుసుకున్న వారిలో పార్టీ ఒంగోలు పార్లమెంట్ ఎన్నికల పరిశీలకుడు టీజేఆర్ సుధాకరబాబు, మండల అధ్యక్షుడు సామంతుల రవికుమార్‌రెడ్డి, కేశవరపు కృష్ణారెడ్డి, రియాజ్ ఉన్నారు.

బుర్రా దంపతుల విస్తృత ప్రచారం


ఇంటింటి ప్రచారంలో బుర్రా మధుసూదన్ యాదవ్

- ఉప్పుచెరువు కాలనీలో ఇంటింటికి తిరిగి ఓట్ల అభ్యర్థన
- పేదల బతుకులు మారాలంటే వైఎస్సార్‌సీపీని గెలిపించాలని విజ్ఞప్తి

కందుకూరు: వైఎస్సార్ సీపీ అభ్యర్థి బుర్రా మధుసూదన్‌యాదవ్, ఆయన సతీమణి లక్ష్మి దంపతులు పట్టణంలో ముమ్మరంగా ఎన్నికల ప్రచారం చేస్తున్నారు. ఇంటింటికి తిరుగుతూ వచ్చే ఎన్నికల్లో తమను ఆదరించాలంటూ ఓటర్లకు విజ్ఞప్తి చేస్తున్నారు. దీనిలో భాగంగా బుధవారం రాత్రి పట్టణంలోని మూడవ వార్డు ఉప్పుచెరువు కాలనీలో ఇరువురు ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాలనీలో ప్రతి ఇంటికి వెళ్లిన వారు ఆప్యాయంగా పలకరిస్తూ, మరో రెండు నెలల్లో జరగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైఎస్సార్ సీపీని గెలిపించాలంటూ కోరారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా మధుసూదన్‌యాదవ్‌కు, ఎంపీగా విజయసాయిరెడ్డికి ఓటు ఆదరించాలంటూ విజ్ఞప్తి చేశారు. గడిచిన ఐదేళ్లలో అనేక సంక్షేమ పథకాల ద్వారా పేదల బతుల్లో పెనుమార్పులు తీసుకొచ్చారని వివరించారు. అలాగే వెనుకబడిన వర్గాలకు చెందిన వారిని రాజకీయంగా ఎదిగేందుకు అవకాశాలు కల్పిస్తున్నారని , అందులో భాగంగానే బీసీ అభ్యర్థినైన తనను కందుకూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎంపిక చేశారని గుర్తు చేశారు. వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు షేక్ రఫీ, స్థానిక నాయకులు రమణమయ్య, కుమారి, పరిశుద్ధరావు, మస్తాన్, జి.మాధవరెడ్డి, రియాజ్, కిశోర్, కుమారస్వామి, యేబు, ఏ మాధవ రెడ్డి, కొల్లిపర శ్రీనివాసులు, థామస్, దాసరి బాలాజీ, రేణమాల అయ్యన్న, దాసరి మాల్యాద్రి, రవీంద్ర, ఎస్కె మస్తాన్, నగళ్ల నారయ్య, చీమకుర్తి కృష్ణారెడ్డి, చనమాల శ్రీధర్, రహీం, ఉప్పులూరి రవీంద్ర, తల్లపనేని గోపి, జిల్లెలమూడి కోటేశ్వర రావు, మహిళా నాయకురాలు కామాక్షినాయుడు, దేవరకొండ ఆదిలక్ష్మీ, ప్రసన్నకుమారి, ధరణి, రేఖ, లక్ష్మీకాంతం, సరళ, మస్తానమ్మ పాల్గొన్నారు.

జగనన్న సైనికులుగా పార్టీ కోసం పనిచేస్తాం

కందుకూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఇచ్చిన ప్రోద్బలంతోనే రాజకీయంగా ఎదిగామని, వచ్చే ఎన్నికల్లో జగనన్న కోసం సైనికుల్లా పనిచేస్తామని వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు పాశం కొండయ్య, కుమారి దంపతులు అన్నారు. వైఎస్సార్ సీపీ అభ్యర్థి బుర్రా మధుసూదన్‌యాదవ్ బుధవారం పాశం కొండయ్యను ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా బుర్రా మాట్లాడుతూ గతంలో పనిచేసిన విధంగానే పార్టీలో క్రియాశీలకంగా పనిచేయాలని, పార్టీలో తగిన ప్రాధాన్యత ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పాశం కొండయ్య మాట్లాడుతూ దాదాపు 25 ఏళ్లుగా ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి అనుచరులుగా కొనసాగామని, ఆయన ఇచ్చిన ప్రోత్సాహంగా రాజకీయంగా ఎదిగామన్నారు. వచ్చే ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ పాకనాటయ్య, సచివాలయ కన్వీనర్లు బోగిశెట్టి దత్తాత్రేయ, పాశం భూపతి, పసుపులేటి పెంచలయ్య, నడిగంటి రమేష్, పసుపులేటి శివయ్య, బ్రహ్మయ్య, ఎర్రబల్లి నరశింగరావు, బుర్రెడ్డి, బోగిశెట్టి శేషయ్య, పాశం రాజా, పసుపులేటి వేణు, పసుపులేటి బాబు, బోగిశెట్టి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.


పాశం కొండయ్య, కుమారి దంపతులతో బుర్రా

మౌలిక వసతులకు పెద్ద పీట

- రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి సురేష్
- కొండపి మండలం మూగచింతల, గుర్రప్పడియలో ప్రచారం

కొండపి(మర్రిపూడి): కొండపి మండలంలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేసి ప్రజల సమస్యలు తీరుస్తానని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి, వైఎస్సార్ సీపీ కొండపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్ హామీ ఇచ్చారు. కొండపి మండలం మూగచింతల, గుర్రప్పడియ గ్రామాల్లో బుధవారం రాత్రి పల్లె పల్లెకు సురేష్ అన్న సిద్ధం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. మంత్రి సురేష్ మాట్లాడుతూ.. గ్రామాల్లో అంతర్గత రోడ్లు, డ్రైనేజీ, తాగు, సాగు నీటి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. తాను ఇన్‌చార్జిగా బాధ్యతలు చేపట్టిన మూడు నెలల్లోనే నియోజకవర్గంలో సుమారు రూ.1.15 కోట్లకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేశానని, మంచినీటి బోర్లకు మరమ్మతులు చేయించానని, రోడ్లు వేయించానని, విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయించానని గుర్తు చేశారు. రానున్న ఎన్నికల్లో అసెంబ్లీ అభ్యర్థిగా తనను, ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. మంత్రి సురేష్ పర్యటన సందర్భంగా రెండు గ్రామాల ప్రజలు అపూర్వ స్వాగతం పలికారు. భారీ ర్యాలీ నిర్వహించారు. గ్రామాల్లోని అన్ని కాలనీల ప్రజలతో మంత్రి సురేష్ మమేకమై వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.


గుర్రప్పడియ గ్రామంలో మాట్లాడుతున్న మంత్రి సురేష్